కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశ కార్యకర్తలు

ఆశ వర్కర్లకు రూ. 18 వేల వేతనం ఇవ్వాలి

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మాధవి

ఖిలావరంగల్, మార్చి 19: ఆశ వర్కర్లకు నెలకు రూ. 18 వేల వేతనం ప్రకటిం చే వరకూ పోరాటం చేస్తామని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బుధవారం వరంగల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ సత్యశారదకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లోనే ఫిక్స్‌డ్ వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించేలా జీవో విడుదల చేయాలని మాధవి కోరారు. అలాగే, ఏఎన్ఎం శిక్షణ పూర్తి చేసిన ఆశలకు ఉద్యోగోన్నతి కల్పించాలన్నారు. అలాగే, రూ. 50 లక్షలు బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రాణి, సుజాత, వజ్ర, సునీత, రత్నకుమారి, మాధవి, పద్మ, మంజుల, రమ, సంధ్య, రమ, రజిత, రేణుక, అరుణ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

సమీక్షలో కలెక్టర్ సత్యశారద

ఖిలావరంగల్, మార్చి 19: జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం ఆమె సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా సమీక్షించారు. జిల్లాలోని నీటి సమస్య తీవ్ర ప్రభావం చూపే గ్రామాలను గుర్తించి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలన్నారు. బోరుబావులకు మరమ్మతులు చేపట్టాలన్నారు. అలాగే, తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో ప్రైవేటు బావులను అద్దెకు తీసుకొని తాగునీరు సరఫరా చేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్‌పై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, చలివేంద్రాల ఏర్పాటు, వైకుంఠ ధామాలు, పల్లెప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సమీక్షలో అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఆర్డీవో కౌసల్యాదేవి, డీపీవో కల్పన పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి సమస్య రావొద్దు

నర్సంపేట/సంగెం/దుగ్గొండి/చెన్నారావుపేట, మార్చి 19: వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా బీసీ సంక్షేమ అధికారి, నర్సంపేట మండల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి, సంగెం మండల ప్రత్యేకాధికారి రమేశ్, దుగ్గొండి మండల ప్రత్యేకాధికారి సంగీతలక్ష్మి, చెన్నారావుపేట మండల ప్రత్యేక అధికారి బాలకృష్ణ సూచించారు. ఆయా మండల పరిషత్ కార్యాలయాల్లో బుధవారం వారు కార్యదర్శులు, గ్రామాల ప్రత్యేక అధికారులతో సమీక్షించారు. గ్రామాల్లో తాగునీటి సమస్య ఉంటే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. మిషన్ భగీరథ పైపులైన్లు, తాగునీటిలో సమస్యలు ఉత్పన్నమైతే గ్రామాల్లో రైతుల వద్ద వ్యవసాయ బావులను అద్దెకు తీసుకొని తాగునీరు అందించాలన్నారు.

కొమ్మాల అంగడి టెండర్ రూ. 49 లక్షలు

గీసుగొండ, మార్చి 18: మండలంలోని కొమ్మాల అంగడికి బుధవారం ఎంపీవో ప్రభాకర్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహించారు. ఇందులో 48 మంది పాల్గొన్నారు. గ్రామానికి చెందిన బాలోజు నాగయ్య రూ. 49 లక్షలకు దక్కించుకున్నాడు. పంచాయతీ విధించిన ధరల ప్రకారమే రాదారి వసూలు చేయాలని ఎంపీవో కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యదర్శి శంకర్‌రావు పాల్గొన్నారు.

రాయపర్తికి రూ. 3.96 లక్షలు

రాయపర్తి: మండలకేంద్రంలో ప్రతి గురువారం నిర్వహిస్తున్న అంగడి బహిరంగ వేలాన్ని జీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట మండలంలోని కొత్తపల్లికి చెందిన చిన్నాల భద్రాద్రి రూ. 3.96 లక్షలకు దక్కించుకున్నట్లు కార్యదర్శి వల్లె వినోద్‌కుమార్ తెలిపారు. గతేడాది నర్సంపేటకు చెందిన ప్రభాకర్ రూ. 4.03 లక్షలకు దక్కించుకోగా, ఈ ఏడాది రూ. 7 వేల ఆదాయం తగ్గింది. కార్యక్రమంలో కారోబార్ రాంచంద్రయ్య, కాంట్రాక్టర్లు అనిల్‌కుమార్, రామారావు, ధనుంజయ, వెంకట్రాంనర్సయ్య పాల్గొన్నారు.

నేడు మామిడిపండ్ల మార్కెట్ ప్రారంభం

కాశీబుగ్గ, మార్చి 19: ముసలమ్మకుంట మార్కెట్ కమిటీ గోదాముల సమీపంలో మామిడిపండ్ల మార్కెట్‌ను గురువారం ప్రారంభిస్తున్నట్లు కార్యదర్శి జి.రేడ్యా తెలిపారు. పండ్ల వ్యాపారుల, మామిడి రైతుల శ్రేయస్సు దృష్టిలో మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-326545

CHANGE OF NAME
I, BOKKA SARITHA (New name) resident of H.No: 13-220, Ambedkar Nagar, Hasanparthy, Hanumakonda Dist-506371, Telangana,. Changed my name from JANNU SHALIMA (Old name) W/o JANNU SURENDER to BOKKA SARITHA for all purposes.

WANTED
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330663-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

టెన్త్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లాలో 49 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- పోలీసులు బందోబస్తు చేపట్టాలి
- సమీప జిరాక్స్ సెంటర్లు మూసివేయాలి
- పిల్లలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి
- సమీక్షలో కలెక్టర్ సత్యశారద

దివ్యాంగుల హక్కులచట్టం, జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యశారద

ఖిలావరంగల్, మార్చి 19: జిల్లాలో శుక్రవారం నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షలను అధికారులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సత్యశారద ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో బుధవారం ఆమె సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్షించారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లాలో 49 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి, 49 మంది ముఖ్య పర్యవేక్షకులు, 49 మంది శాఖా అధికారులు, ముగ్గురు ఫ్లయింగ్ స్క్వాడ్స్, నలుగురు కస్టోడియన్లు, 461 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు వివరించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, 144 సెక్షన్ అమలు చేయాలని, సెంటర్ల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలన్నారు. అలాగే, వేసవి దృష్ట్యా పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, నిరంతర విద్యుత్ కల్పించడంతోపాటు ఏఎన్ఎం, ఫస్ట్ ఎయిడ్, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష సమయానికి అనుకూలంగా ఆయా రూట్లలో ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన రూట్లలో ప్రశ్న, జవాబు పత్రాలు తరలింపు సమయంలో పోలీస్ ఎస్కార్ట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థులు భయభ్రాంతులకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను సూచించారు. సమీక్షలో డీఆర్వో విజయలక్ష్మి, డీఈవో జ్ఞానేశ్వర్, ఆర్డీవోలు పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో దివ్యాంగుల హక్కుల చట్టం, జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం జరిగింది. దివ్యాంగుల సమస్యల పరిష్కారంతోపాటు వారికి అందాల్సిన సంక్షేమ పథకాలపై చర్చించారు. సమీక్షలో అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఆర్డీవో కౌసల్యాదేవి, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివ రావు, ఎల్‌డీఎం రాజు, జిల్లా రవాణా శాఖ అధికారి శోభన్‌బాబు పాల్గొన్నారు.

గుండెపోటుతో టెన్త్ విద్యార్థి మృతి

- తల్లిదండ్రుల కలలు ఆవిరి
- శోకసంద్రంలో కుటుంబ సభ్యులు

అశ్వంత్‌రెడ్డి(ఫైల్)

చెన్నారావుపేట, మార్చి 19: తమ కుమారుడు ఉన్నతంగా చదువుకొని జీవితంలో బాగా స్థిరపడాలని కలలు కన్న తల్లిదండ్రులకు చివరికి కన్నీళ్లే మిగిలాయి. గుండెపోటుతో పదో తరగతి విద్యార్థి మృతి చెందిన ఘటన మండలంలోని జల్లి గ్రామంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన పింగిళి రజినీకర్‌రెడ్డి–నవత దంపతుల ఏకైక కుమారుడు అశ్వంత్‌రెడ్డి నర్సంపేట పట్టణంలోని మదర్స్ ల్యాండ్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. ఏకైక కుమారుడు కావడంతో గారాబంగా పెంచుకుంటున్నారు. ఈ క్రమంలో బాలుడు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. అతడికి తల్లిదండ్రులు మెరుగైన చికిత్స అందిస్తున్నారు. ఈ నెల 21వ తేదీ నుంచి వార్షిక పరీక్షలు ఉండడంతో ప్రిపేర్ అవుతున్నాడు. ఈ నేపథ్యంలో బుధవారం బాలుడు గుండెపోటుకు గురికావడంతో గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. తమ కుమారుడు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతాడని కలలు కన్న తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. అశ్వంత్‌రెడ్డి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నారు.

నేడు బల్దియా బడ్జెట్ సమావేశం

వరంగల్, మార్చి 19: జీడబ్ల్యూఎంసీ 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ సమావేశం గురువారం నిర్వహించనున్నారు. మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన బల్దియా కౌన్సిల్ హాల్‌లో ఉదయం 11.30 గంటలకు సమావేశం ప్రారంభం కానుంది. 2025–26 బడ్జెట్‌ను అధికారులు భారీగా రూపొందించినట్లు సమాచారం. కాగా, మేయర్ గుండు సుధారాణి అధికారులతో సమీక్షిస్తూ బడ్జెట్ సంబంధిత సమాచారంతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఆదాయ వ్యయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ఆర్థికాంశాల కేటాయింపులపై సిద్ధం కావాలన్నారు.

బంగారు నగల బ్యాగు మాయం

నెక్కొండ, మార్చి 19: నెక్కొండ నుంచి నాగారం వెళ్లేందుకు ఓ మహిళ ఆర్టీసీ బస్సు ఎక్కుతున్న క్రమంలో బంగారు నగలు ఉన్న బ్యాగును మరో మహిళ మాయం చేసింది. బుధవారం జరిగిన ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని నాగారానికి చెందిన సమ్మెట రజిత బుధవారం మధ్యాహ్నం తన గ్రామానికి వెళ్లేందుకు నెక్కొండలో ఆర్టీసీ బస్సు ఎక్కింది. ఆమె పక్కనే ఉన్న గుర్తుతెలియని మహిళ బస్సు ఎక్కుతున్నట్లు నటించి రజిత బ్యాగును మాయం చేసింది. బస్సు ఎక్కిన తర్వాత బ్యాగు కనిపించకపోవడంతో రజిత బస్సును ఆపి బస్టాండ్ వద్దకు చేరుకొని వెతికింది. అందులో మూడు తులాల బంగారు నగలు, రూ. వెయ్యి ఉన్నట్లు బాధితురాలు తెలిపింది. రజిత ఫిర్యాదు మేరకు పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు.

వృద్ధుడిని కొట్టిన ఒకరిపై కేసు నమోదు

సంగెం, మార్చి 19: వృద్ధుడిని కొట్టిన ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎల్.నరేశ్ తెలిపారు. మండలంలోని నర్సానగర్ పరిధి జాటోత్‌తండాకు చెందిన జాటోత్ వెంకట్రాం ఈ నెల 18న రాత్రి సమయంలో తన ఇంటి ఆవరణలో ఉన్న గోళెంలోని నీటిని మేకలు తాగుతుండడంతో వాటిని తరిమాడు. ఈ క్రమంలో అక్కడకు వచ్చిన లావుడ్యా వెంకన్న తన మేకలను ఎందుకు కొడుతున్నావని కర్రతో వెంకట్రాంపై దాడి చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఫలితాల్లో మెరిసిన యువత

రేవంత్‌కుమార్, మౌనిక

కాశీబుగ్గ/నల్లబెల్లి, మార్చి 19: ఇటీవల వెలువడిన ఫలితాల్లో యువత మెరిసింది. వరంగల్ దేశాయిపేటకు చెందిన కీర్తి రేవంత్‌కుమార్ గేట్ 2025 అగ్రికల్చల్ ఇంజినీ రింగ్‌లో ఆలిండియా మొదటి ర్యాంక్ సాధించాడు. 100కు 74.67 మార్కులతో దేశంలోనే మొదటి ర్యాంకు సాధించాడు. అలాగే, తెలంగాణ పబ్లిక్ కమిషన్–2022లో ఉమెన్స్ డెవలప్‌మెంట్, చైల్డ్‌వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో ఎక్స్‌టెన్షన్ గ్రేడ్–1 ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల కాగా, గత జనవరిలో పరీక్ష నిర్వహించారు. ఇందులో నల్లబెల్లి మండలకేంద్రానికి చెందిన ఉడుత మౌనిక ఐసీడీఎస్‌లో సూపర్‌వైజర్ ఉద్యోగం సాధించింది.

ముగిసిన ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు

గిర్మాజీపేట, మార్చి 19: ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిశారు. జనరల్, ఒకేషనల్ కోర్సుల్లో మొత్తం 6344 మంది విద్యార్థులకు 6059 మంది హాజరు కాగా, 285 మంది గైర్హాజరైనట్లు డీఐఈవో శ్రీధర్‌సుమన్ తెలిపారు. రంగశాయిపేట ప్రభుత్వ కళాశాలలో ఇద్దరు, సంగెం ప్రభుత్వ కళాశాలలో ఒకరిపై మాల్‌ప్రాక్టీస్ కేసు నమోదు చేసి డిబార్ చేసినట్లు పేర్కొన్నారు.

'బీసీలకు దక్కని సముచిత స్థానం'

వర్ధన్నపేట, మార్చి 19: రాష్ట్ర ప్రభుత్వ బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2025–26 బడ్జెట్‌లో సముచితస్థానం దక్కలేదని వర్ధన్నపేట బీసీ ఐక్య వేదిక ప్రతినిధులు శివ, కాంత్రి, నాగరాజు అన్నారు. మండలకేంద్రంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ. 3,04,965 కోట్ల బడ్జెట్‌లో జనాభాలో 56.39 శాతం ఉన్న బీసీలకు కేవలం రూ. 11,405 కోట్లు మాత్రమే కేటాయించడం బాధాకరమన్నారు. సమావేశంలో బీసీ ఐక్య వేదిక మండల ప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

ప్రజల కోసం గ్రంథాలయం ఏర్పాటు

కరీమాబాద్, మార్చి 19: ప్రజల కోసం డివిజన్ పరిధిలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తున్నట్లు వరంగల్ 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ తెలిపారు. ఎస్ఆర్ఆర్‌తోటలో బుధవారం ఆమె గ్రంథాలయ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అందరి సహకారంతో డివిజన్‌లో గ్రంథాలయం ఏర్పాటు చేయనున్నట్లు ఆమె చెప్పారు. విద్యార్థులు, నిరుద్యోగులకు గ్రంథాలయం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఏఈ ముజామిల్, మాజీ కార్పొరేటర్లు పల్లం రవి, వేణుగోపాల్, స్థానికులు పాల్గొన్నారు.

కొత్త ఓటర్ల నమోదుకు సహకరించాలి

- ఏప్రిల్ 1 నుంచి నమోదు ప్రక్రియ
- సమీక్షలో గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

వరంగల్, మార్చి 20: కొత్త ఓటర్ల నమోదుకు రాజకీయ పార్టీలు సహకరించాలని వరంగల్ తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే కోరారు. సమ్మర్ రివిజన్ ఆఫ్ ఎలక్ట్రోల్స్‌లో భాగంగా వరంగల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం ఆమె నూతన ఓటర్ల నమోదుపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షించారు. రివిజన్ షెడ్యూల్‌లో భాగంగా ఏప్రిల్ ఒకటిన ప్రారంభం కానున్న ఓటరు నమోదుపై ఆమె వివరించారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల నమోదు, చేర్పులపై రాజకీయ పార్టీలు శ్రద్ధ వహించాలన్నారు. ఓటర్ల నమోదు శాతాన్ని పెంచాలని సూచించారు. సమీక్షలో తహసీల్దార్ ఇక్బాల్, బీజేపీ, టీడీపీ, వైఎస్ఆర్ కాంగ్రెస్, ఎంఐఎం పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ట్రేడ్ ఫీజుల వసూళ్లపై దృష్టి పెట్టాలి

గ్రేటర్ వరంగల్ పరిధిలోని కమర్షియల్ ట్రేడ్ ఫీజు వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. బల్దియా కార్యాలయంలో కమర్షియల్ ట్రేడ్ వసూళ్ల పురోగతిపై సమీక్షించారు. కమర్షియల్ ట్రేడ్ ఫీజు వసూళ్లను వేగవంతం చేయాలన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జవాన్లతో బృందాలు ఏర్పాటు చేసి వసూళ్లు చేపట్టాలన్నారు. కాశీబుగ్గ, కాజీపేట సర్కిళ్లలో ఏడు బృందాల చొప్పున ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమీక్షలో సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, రవీందర్, ఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, ఐటీ మేనేజర్ రమేశ్ పాల్గొన్నారు.

సమయపాలన పాటించకుంటే చర్యలు: డీఎంహెచ్‌వో

మాట్లాడుతున్న డాక్టర్ సాంబశివరావు

కాశీబుగ్గ, మార్చి 19: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న వైద్య సిబ్బంది సమయపాలన పాటించి, దవాఖానకు వచ్చే పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో డాక్టర్ బి.సాంబశివరావు హెచ్చరించారు. బుధవారం ఆయన 3వ డివిజన్ పైడిపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని, మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్‌లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు అందించాలని కోరారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి, తగిన చికిత్సలు అందించాలన్నారు. వేసవిలో నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలనారు. కార్యక్రమంలో పల్లె దవఖాన వైద్యులు మౌనిక, డిప్యూటీ డెమో అనిల్‌కుమార్, ఎల్డీ కంప్యూటర్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

సర్కారు బడిలో విజయోస్తు కార్యక్రమం

తల్లిదండ్రులకు పాదపూజ చేస్తున్న విద్యార్థులు

పర్వతగిరి, మార్చి 19: పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు బాగా రాయాలని కోరుతూ మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బుధవారం విజయోస్తు కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం పాక రమేశ్ బాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎథికల్ కెరీర్ గైడెన్స్ సంస్థ చైర్మన్ గూడెల్లి శివ ప్రసాద్ హాజరై విద్యార్థులకు వార్షిక పరీక్షలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. అదేవిధంగా రోళ్లకల్ ఆర్డీఎఫ్ పాఠశాలలో తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 10వ తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు కూస రాజు సామగ్రి అందించారు. అంతేకాకుండా కొండపెల్లి శ్రీనివాస్ విద్యార్థులందరికీ చేతి గడియారాలు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం రాములు, అసిస్టెంట్ హెచ్ఎం రమేశ్, పీఎస్ ఇన్‌చార్జి హెచ్ఎం బాలరాజు, టీచర్లు పాల్గొన్నారు.

పోరాటాలతోనే ఎస్సీ వర్గీకరణకు ఆమోదం

వరంగల్: ఎంజీఎం సెంటర్‌లో స్వీట్లు పంచుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

వరంగల్/నర్సంపేట/దుగ్గొండి, మార్చి 19 : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పోరాటాల ఫలితంగానే నేడు ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని సంఘం జిల్లా ఇన్‌చార్జి బిర్రు మహేందర్ అన్నారు. బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా బుధవారం ఎమార్పీఎస్, ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. ఎంజీఎం దవాఖాన సెంటర్‌లో పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి ర్యాలీగా వెళ్లి బల్దియా కార్యాలయ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అలాగే, నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలు చల్లారు. అంతేకాకుండా ఎస్సీ ఉపకులాల చైర్మన్ మేడి పాపన్న ఆధ్వర్యంలో దుగ్గొండి మండలంలోని తొగర్రాయి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

కలెక్టరేట్ వద్ద టెక్స్‌టైల్ పార్కు భూ నిర్వాసితుల ధర్నా

పురుగు మందు డబ్బాలతో నిరసన తెలుపుతున్న టెక్స్‌టైల్ పార్కు భూ నిర్వాసితులు

పురుగుల మందు డబ్బాలతో ఆందోళన

ఖిలావరంగల్, మార్చి 19: గీసుగొండ మండలం శాయంపేట హవేలీలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో భూములు కోల్పోయిన బాధితులు బుధవారం వరంగల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదని బాధితులు పురుగుల మందు డబ్బాలతో వచ్చి నిరసన తెలిపారు. దీంతో ఆర్డీవో కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పంట భూములను తీసుకొని ఏళ్లు గడుస్తున్నా ఒక్క రూపాయి పరిహారం చెల్లించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, కలెక్టర్, ప్రజాప్రతినిధులు స్పందించి 15 రోజుల్లో నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో భూ నిర్వాసితులు సముద్రాల యాకసామి, పలుగు సరస్వతి, ఆకుల విజయలక్ష్మి, గుండారాజ్, కాలువ రాజవ్వ, కొంగర హరీశ్, పొన్నాల సాంబయ్య, స్వజన్, నరసింహ, కొమురయ్య, పార్వతమ్మ, వీరస్వామి, లక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలు పెంచాలి

నర్సంపేట, మార్చి19: విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలు పెంపొందించాలని ఎస్సీఈఆర్టీ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ఎం అహ్మద్ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం మండలంలోని మహేశ్వరం జడ్పీ హెచ్ఎస్‌ను ఆయన తనిఖీ చేశారు. 9, 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. అదేవిధంగా ఆయన నర్సంపేట పట్టణంలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాల పిల్లల సమక్షంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు.

ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించాలి

సంగెం: ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించాలని ఎస్సీఈఆర్‌టీ ఫ్యాకల్టీ సయ్యద్ మతిన్ అన్నారు. మండలకేంద్రంలోని కేజీబీవీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు అన్ని సబ్జెక్టులపై మెళకువలు నేర్పారు. పిల్లలకు ఎలా బోధించాలో ఉపాధ్యాయులకు సూచనలు చేశారు.

విద్యకు ప్రాధాన్యం ఇవ్వలేదు..

ఖిలావరంగల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యకు ప్రాధాన్యం ఇవ్వలేదు. ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల కల్పనలో జాతీయ స్థాయిలో తెల